కర్నూలు | నంద్యాల
వార్త
16 సెప్టెంబర్ , 2024 సోమవారం పేజీలు 4

# సిరిసంపదలతో.. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- రాష్ట్ర పరిశ్రమల వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** సిరిసంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని గణనాథుడిని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వేడుకున్నారు. ఆదివారం రాంబోట్ల దేవాలయం నందు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి రాష్ట్రపరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సాగనంపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణనాథుడికి 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఆదివారం జిల్లాలో నిర్వహిస్తున్న నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు అందరు సిరిసంపదలతో ఉండేలా చూడాలని గణనాథుడిని వేడుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం రాంబోట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును రూ.2,32,000లకు వారు వరుసగా నాల్గవసారి నంద్యాల పార్లమెంటు సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, పాణ్యం, శాసన సభ్యులు గౌరిచరితారెడ్డి, ఆధోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నగర మేయర్ బి వై రామయ్య,



జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, జిల్లా ఎస్పీ బిందు మాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి బప్పా.. మోరియా..!













గణపతి బప్పా మోరియా అంటూ కర్నూలు నగరం మారుమోగింది. నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడిని భక్తిశ్రద్ధలతో తల్లి గంగమ్మ గుడి చేర్చారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గణనాథునికి ఉత్సాహంగా పూజలు చేశారు... చిందులేశారు... గంతులేశారు.. అధికారులు నాయకులు ప్రజలు కలిసికట్టుగా వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.







కర్నూలు నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నగరంలోని అన్ని ప్రాంతాల్లో మంటపాలు వెలిశాయి. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించారు. పూజలు అందుకున్న గణనాథుని భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లి ఒడి చేర్చారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ప్రభుత్వ ఏర్పాట్లతో వినాయక శోభాయాత్ర ఘనంగా సాగింది. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసి వినాయక నిమజ్జనానికి సహకరించింది. దీంతో గణనాథుడు ప్రశాంతంగా తల్లివడి చేరాడు. ఎందరో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు.

**కర్నూలు, ప్రభాతవార్త :**

పాలనా గణపతితో నిమజ్జనానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఇన్చార్జి డిఆర్ఓ చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ ఆవరణంలో ప్రతిష్టించిన పరిపాలన గణపతి విగ్రహానికి ఇన్చార్జి డిఆర్ఓ చిరంజీవి, పూజలు చేసి నిమజ్జనానికి సాగనంపిన నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఆర్ఓ మాట్లాడుతూ ఈరోజు కర్నూలు నగరంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన పరిపాలన గణపతితో ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ తర్వాత అంత ఘనంగా కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకుంటామని సాంప్రదాయానికి ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకున్నామని డిఆర్ఓ పేర్కొన్నారు.

సిరి సంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని గణనాథుడిని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ వేడుకున్నారు. ఆదివారం రాంబోట్ల దేవాలయం నందు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ సాగనంపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణనాథుడికి తొమ్మిది రోజుల పాటు భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈరోజు జిల్లాలో నిర్వహిస్తున్న నిమజ్జనన్నీ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా అని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు అందరూ సిరి సంపదలతో ఉండేలా చూడాలని గణనాథుడిని వేడుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం...

• వివరాలు 2లో

## వరద జలాలతో.. జలాశయాలు కళకళ..!

- నెలన్నర వ్యవధిలో 108 టిఎంసిల తరలింపు..
- రాయలసీమకు పుష్కలంగా సాగు, త్రాగునీరు..
- భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ చరిత్రలో.. కృష్ణా జలాల తరలింపు...



**పాములపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** వరద జలాలతో.. జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి. కేవలం నెలన్నర వ్యవధిలోనే 108 టిఎంసిల కృష్ణా జలాలను తరలించి తెలుగుగంగ అధికారులు చరిత్ర సృష్టించారు. రాయలసీమతో పాటు పొరుగురాష్ట్రమైన చెన్నైకి తాగు, సాగునీటి అవసరాల కోసం శ్రీశైలం జలాశయాన్ని నిర్మించారు. అయితే ఈఏడాది కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో ఎగువ నుంచి వరదనీరు పోటెత్తింది. దీంతో పాటు రాష్ట్రంలో వరస తుఫాన్‌లు సంభవించడంతో రాయలసీమ జలాశయాలు జలకళతో కలకళలాడుతున్నాయి. జూలై 7న శ్రీశైలం జలాశయంలో 854 అడుగులకు నీటి నిల్వలు చేరడంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వద్వారా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు చేరిన నీటిని సీమ జలాశయాలకు తెలుగుగంగ, జిఎన్ఎస్ఎస్, ఎస్కేప్ కాల్వల మీదుగా వరద జలాలను తరలించారు. శ్రీశైలం జలాశయం మీద అధారపడిన సీమ ప్రాజెక్టులు బ్రహ్మం సాగర్ తప్ప మిగిలిన జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. గత నెల ఆగష్టులోనే అధికంగా నీటి విడుదల చేపట్టడంతో రాయలసీమకు పుష్కలంగా తాగు, సాగునీటి విడుదల సజావుగా జరిగే అవకాశం ఉంది.

**నెలన్నర వ్యవధిలో 108 టిఎంసిల నీటి తరలింపు:** ఎగువన కురిసిన భారీ వర్షాలతో వరద జలాలను జలాశయాలకు నింపడంలో ప్రభుత్వం సఫలికృతం అయింది. జూలై 7 నుంచి సెప్టెంబర్ 15వ తేది ఆదివారం ఉదయం 6 గంటల వరకు 108 టిఎంసిల నీటిని రాయలసీమ జలాశయాలకు తరలించినట్లు జలవనరుల శాఖ అధికారుల గణాంకాలు వెల్లడించాయి. భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ కాల్వ ద్వారా వెలుగోడు జలాశయం మీదుగా 48.25 టిఎంసిలు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 50.23 టిఎంసిలు, ఎస్కేప్ చానల్ కాల్వ నుంచి 9.91 టిఎంసిల నీటిని విడుదల చేపట్టారు. వెలుగోడు జలాశయం పూర్తి నీటి సామార్థ్యం 16.95 టిఎంసిలు కాగ ప్రస్తుతం 15 టిఎంసిల నీరు నిల్వ ఉంది. అలాగే గోరుకల్లు జలాశయం 12 టిఎంసిలకు గాను 8.5 టిఎంసిలు, గండికోట 28 టిఎంసిలకు గాను 26 టిఎంసిలు, సోమశిల 78 టిఎంసిలకు గాను 49 టిఎంసిల నీటిని తరలించి జలాశయాలను దాదాపుగా నింపుకున్నారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 30 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా రాయలసీమ ప్రాంతంలో నంద్యాల, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయనున్నారు. అంతేకాకుండా చెన్నైకి తాగునీటి అవసరాలు కూడ కృష్ణా జలాలతో ఈఏడాది తీరినట్లయింది. ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగునీటి విడుదలకు ఎలాంటి ఢోకా ఉండదని నీటిపారుదల శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఈఏడాది వరద జలాలను అతితక్కువ సమయంలో తరలించి సీమ ప్రాజెక్టులకు జలకళ తీసుకురావడంలో అటు ప్రభుత్వం ఇటు సంబంధిత అధికారులు సఫలీకృతులయ్యారు. అదేవిధంగా ప్రాజెక్టుల నుంచి కాల్వలకు నీటి విడుదల సకాలంలో చేపట్టడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది.





## వెల్దుర్తి మండలాన్ని వదలని.. జ్వరాలు

- వెల్దుర్తి పట్టణంలోని పలువార్డుల్లో జ్వరాల బారినచిన్నారులు,మహిళలు,వృద్ధులు..
- యల్.నగరం,యల్.కొట్టాల,కలుగోట్ల,పుల్లగుమ్మి,ఎస్.బోయినపల్లి గ్రామాలలో జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు
- సీజనల్ వ్యాధులపై అవగాహన ఏది..?..అవగాహన కల్పించాలంటూ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఇచ్చిన ఆదేశాలు బేఖాతరు..



**వెల్దుర్తి, సెప్టెంబర్15, ప్రభాతవార్త** వెల్దుర్తి మండలాన్ని జ్వరాలు వదలడం లేదు. వెల్దుర్తి పట్టణంలోని 2వ వార్డు, 13 వార్డులతో పాటు పలు వార్డుల ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు, వాంతులతో వెల్దుర్తి సిహెచ్‌సిలో చేరి వైద్యసేవలు పొందుతున్నారు. వెల్దుర్తి పట్టణం 13వ వార్డుకు చెందిన 7 సంవత్సరాల అర్షద్‌కు గత 4 రోజులుగా జ్వరం ఉండగా శనివారం వెల్దుర్తి సిహెచ్‌సిలో తల్లితండ్రులు చేర్పించారు. ఈ చిన్నారికి టైఫాయిడ్ ఉందని వైద్యులు తమకు తెలిపినట్లు వారు చెప్పారు. 2వ వార్డులో ఒక వృద్ధురాలు గత3 రోజుల కిందట దగ్గు, జ్వరంతో వైద్యసేవలు పొందుతుంది. క్రిష్ణగిరికి చెందిన బషీర్‌అహ్మద్ అనే వృద్ధుడు, పుల్లగుమ్మికి చెందిన 2 సంవత్సరాల జెస్సిక 5 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతూ 2 రోజుల క్రితం సిహెచ్‌సిలో చేరింది. యల్.నగరంకి చెందిన సరస్వతి అనే మహిళ, యల్.కొట్టాలకు చెందిన 4 సంవత్సరాల హరీష్, కలుగోట్లకు చెందిన 4 సంవత్సరాల జస్సీ అనే చిన్నారి వాంతులు, జ్వరంతో, ఎస్‌బోయినపల్లికి చెందిన 8 సంవత్సరాల సుశాంత్ జ్వరంతో అల్లాడుతూ సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్నారు. ఈ జ్వరాలు ప్రజలను ఇంతలా పట్టి పీడిస్తున్నాయంటే మురికినీరు నిల్వ ఉండడమా, దోమలు ప్రబలడమా లేక పరిసరాల అపరిశుభ్రతనా అధికారులకే తెలియాలి.

**- సీజనల్ వ్యాధులపై అవగాహన ఏది..?** అవగాహన కల్పించాలంటూ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఇచ్చిన ఆదేశాలు బేఖాతరు.. ఇదే నెలలో సెప్టెంబర్1న కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదేశాల మేరకు ఇంచార్జ్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్.యల్. భాస్కర్ వెల్దుర్తి సిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంలో విఫలం చెందిన విషయంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్వరాల బారిన పడిన రోగుల కేసీట్‌ను పరిశీలించి రోగులను పరీక్షించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది మండల ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఫీవర్ సర్వే చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జూమ్ మీటింగ్‌లో సైతం ఈ విషయాన్ని చర్చించి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. అయితే జిల్లా ఆరోగ్యవైద్యశాఖాధికారి ఇచ్చిన ఆదేశాలను వైద్యశాఖ సిబ్బంది బేఖాతరు చేసినట్లుగా విమర్శలు ఉన్నాయి. వెల్దుర్తి మండలంలో 23 గ్రామపంచాయతీలు, 41 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామంలో వారు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారో ఎవరికి తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు.



## శ్రీశైల మల్లన్నక్షేత్రంలో.. భక్తుల రద్దీ..!



**శ్రీశైలంప్రాజేక్టు, సెప్టెంబర్15, ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్త జనసందోహంతో రద్దితో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## సమాజానికి వ్యాపారులకు అనుసంధాన కర్తలు హమాలీలు

- తమ తల్లిదండ్రులైన కీ.శే.లు బీసీ గు ర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం హమాలీలకు ఉచితంగా దుస్తుల పంపిణీ
- హమాలీలతో బీసీ కుటుంబానికి ఆత్మీయ అనుబంధం ఉంది



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:**
సమాజానికి, వ్యాపారులకు హమాలీలు అనుసంధాన కర్తలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు తమ తల్లిదండ్రులైనా కీ.శే.లు బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బీసీ రాజారెడ్డి హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగానే స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల ప్రియదర్శి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీసీ రాజారెడ్డి తన సొంత నిధులు రూ.70వేలు వెచ్చించి ప్రముఖ కంపెనీ షెర్యాన్స్ కు చెందిన షర్ట్, పాయింట్‌లను హమాలీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హమాలీలను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జా ్ఞపకార్థం నాతోపాటు మా కుటుంబ సభ్యులు ఎన్నో సంవత్సరాల నుంచి పేదలకు అండగా నిలిచేందుకు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. అలాగే 1992లో మొదలైన సేవా కార్యక్రమాలు ఇప్పటి వరకు నిర్విరామంగా కొనసాగిస్తున్నామని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. 1992లో బనగానపల్లె పట్టణంలో కరువు పరిస్థితులు ఏర్పడి తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యాయని, ఆ సమయంలో తమకున్న పది ఎకరాల తోటను బీడు పెట్టి బనగానపల్లె పట్టణ ప్రజలకు తాగునీటిని అందించడం జరిగిందన్నారు. ఆ సమయంలో మా తల్లిదండ్రులు ఎంతో సంతోష పడ్డారని తెలిపారు. ప్రస్తుతం మా తల్లిదండ్రులు మా మధ్యలేకపోయినా వారికి జ్ఞాపకార్థం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. ఇందులో భాగంగానే హమాలీలకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా హమాలీలు నిరంతరం శ్రమిస్తుంటారని అలాంటి వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా బనగానపల్లెలో హమాలీలందరూ కలిసిమెలసి పనిచేస్తుంటారని వారి ఐక్యతను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బీసీ రాజారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చిరస్మరణీయమన్నారు. ప్రస్తుత సమాజంలో చాలా మంది తల్లిదండ్రులను భారంగా భావించి అనాథశరణాలయాల్లో వదిలేస్తుండడం చాలా బాధాకరమన్నారు. ప్రతిఒక్కరు తల్లిదండ్రులను గౌరవిస్తూ వృద్ధాప్యంలో వారికి చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. అలాగే బీసీ రాజారెడ్డి తల్లిదండ్రులు జీవించి ఉంటే వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఎంతోగానో సంతోషించి ఉండేవారన్నారు. బీసీ రాజారెడ్డి వారి తల్లిదండ్రుల పేరు మీద భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని డాక్టర్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయ క్లాత్ స్టోర్ యజమాని రాము, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి బప్పా మోరియా...

**(మొదటి పేజీ తరువాయి ) :** రాంబొట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును 2 లక్షల 32 వేల రూపాయలకు వరుసగా నాలుగోసారి నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నగర మేయర్ బి.వై.రామయ్య, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జన వేడుకల్లో జిల్లా ఎస్పీ బిందు మాధవ్**
ఆదివారం కర్నూలు నగరంలో జరుగుచున్న గణేష్ నిమజ్జన వేడుకల్లో కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పాల్గొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ళలో పోలీసు బందొబస్తు ఏర్పాట్లను ఎస్పీ పర్యవేక్షించారు. మొదటగా ఆదివారం ఉదయం రాంబొట్ల దేవాలయం నందు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని జిల్లా ఎస్పీ ప్రజా ప్రతినిధులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కెసి కెనాల్ వినాయక్ ఘాట్ దగ్గర రాంబొట్ల దేవాలయ గణేష్ విగ్రహ నిమజ్జనం వేడుకల్లో ఎస్పీ పాల్గొన్నారు. కర్నూలులో నిమజ్జనం ప్రశాంతంగా శాంతియుత వాతవరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఈ సంధర్బంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , గణేష్ మహోత్సవ కమిటి సబ్యులు పాల్గొన్నారు.

## తేళ్లపురి వద్ద మగ శవము లభ్యం

**నంద్యాల, సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని తేళ్లపురి వద్ద కుందూ నదిపక్కలోనే గుర్తు తెలియని మగ శవము లభ్యము అయినట్టు నంద్యాల రూరల్ పోలీసులు చెపా ్పరు. సదరు వ్యక్తికి సుమారు 45నుండి 50 సంవత్సరాల వయస్సు ఉంటుంది. వ్యక్తి శరీరముపై వున్నవి దుస్తులు చూడగా బ్రౌన్ కలర్ షర్ట్‌పై బ్లూ కలరు మరియు నలుపుకలరు గీతలు కలవు, కంపెనీ మేడ్ ఫుల్ డ్రాయర్ దాని కలరు నస్యం కలరు కలదు.దానిపై యస్‌యస్‌ఎ అక్షరములు ఎలాస్టిక బెల్ట్‌పై కలవు. ఎత్తు సుమారు 5.8 అడుగులు వుంటుంది.సదరు శవమును గుర్తు పట్టిన వారు ఈ కింద నెంబర్లను సంప్రదించాలని కోరారు. 9121101172, 9121101091

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అవుకు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**
అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1986 సంవత్సరం పదవతరగతి చదివిన పూర్వ విదా ్యర్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా అనాటి ఉపాధ్యాయులైన ఎం పార్వతీశం, పక్కీరారెడ్డి, సుబ్బరాయుడు, ఫకృద్దిన్‌లను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాదాపు 38 ఏళ్ళ క్రితం చదివిన వారంతా ఇప్పుడు సమ్మేళనం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని వారన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుగ్గిరెడ్డి రవీంధ్రనాథ్‌రెడ్డి, మొట్ల రామిరెడ్డి, పక్కీరయ్య, భాస్కర్, మిద్దె ప్రసాద్, సత్యం, మధు, సతీష్, చం ద్రహాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జాఫర్, సత్యం, శైలజా కుమారి, అరుణకుమారి, నాగేశ్వరమ్మ, ప్రసన్న లక్ష్మి, శ్రీదేవి, రాజేశ్వరీ, లక్ష్మీదేవి, సుబ్బలక్ష్మి రమాదేవిలు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి

- విగర్‌బయోటిక్ మాల్విక కంపెనీ ఏరియా మేనేజర్ రవిప్రకాష్‌రెడ్డి

**వెలుగోడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



తక్కువ పెట్టుబడి అధిక దిగుబడితో విగర్ బయోటిక్ మల్వీక కంపెనీ నుండి సోయాబిన్ సాగుచేసిన రైతులు సుముఖంగా ఉన్నారని ఆ కంపెనీ ఏరియా మేనేజర్ రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెలుగోడు మండల పరిధిలోని రెగడగూడూరు గ్రామంలో ఆయన సోయాబిన్ పంట వేసిన రైతులతో సమావేశం అయ్యారు. అంతేకాకుండా వెలుగోడు, గడివేముల, పాములపాడు మండలాల రైతులకు రిసెర్చ్ సోయాబిన్ అనే అంశంపై అవగాహన కల్పించారు. రేగడ గూడూరు గ్రామంలో సుమారు 100 ఏకరాల్లో ఈ పంటను సాగుచేశారు. సాగు విషయంలో రైతులు అనేక సమస్యలను కంపెనీవారితో ఆరా తీశారు. రీసెర్చ్ సోయాబిన్ పంట తెగుళ్ల తట్టుకొని అధిక దిగుబడి నిస్తుందని మేనేజర్ రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈయనతో పాటు కంపెనీ సెల్స్ అఫీసర్ తులసిరామ్ ఉన్నారు.

## బనగానపల్లె సీఐలను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

- ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన టంగుటూరి శీనయ్య మల్లారెడ్డి

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలో రెండు రోజుల క్రితం గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ మేరకు గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రమశిక్షణగా ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన బనగానపల్లె అర్బన్, రూరల్ సీఐలు కృష్ణయ్య యాదవ్, మంజునాథరెడ్డిలకు గణేష్ ఉత్సవ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ నందు రూరల్ సీఐ మంజునాథరెడ్డి, అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్‌లను దుశ్శాలువలతో గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు లాయర్ నాగేంద్రారెడ్డి, టీచర్ నాగరాజు, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐలు మంజునాథరెడ్డి, కృష్ణయ్య యాదవ్‌లు మాట్లాడుతూ పండుగలు స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని అదే విధంగా ప్రజల సహకారంతోనే ప్రతి కార్యం విజయవంతం చేయడానికి వీలవుతుందన్నారు.

**రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు - టంగుటూరి శీనయ్య :**
రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తునా ్నమని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డిలు పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల అధికారుల సహకారం మరువలేనిదని, గతంలో ఎప్పుడులేని విధంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అలాగే గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, టీచర్ నాగరాజులను దుశ్శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ మత పెద్దలతో మోమిన్ గౌస్‌లాజంకు అరుదైన గౌరవం

: టెలికామ్ అడ్వైజర్ మెంబరుగా ఎంపిక కావడంపై హర్షం
: రాజకీయంగా మరింత స్థాయికి ఎదగాలి
: కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అవకాశం రావడం గౌరవించదగ్గ విషయం



**ఆత్మకూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** మైనార్టీలలో కేంద్ర ప్రభుత్వ శాఖలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి ఇచ్చిన అవకాశాని సద్వినియోగం చేసుకునే విదంగా రాజకీయ నాయకులు ముందుండాలని ఆత్మకూరు 5వ వార్డు కౌన్సిలర్ నూతనంగా టెలికామ్ అడ్వైజర్ మెంబరుగా ఎంపికైన మోమిన్ గౌస్ లాజంకు మైనార్టీ మత పెద్దలు అరుదైన గౌరవంతో అభినందించారు. ఆదివారం పట్టణంలోని కొత్తపేట మసీదు ముందు మత పెద్దలు, మైనార్టీ సోదరులు అందరు కలసి స్వచ్ఛందంగా కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోమిన్ గౌస్ లాజం మాట్లాడుతూ రాజకీయంగా మరింత స్థాయికి ఎదగాలనే ఆకాంక్షతో అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆశీర్వాదంతో మైనార్టీ నాయకుడిగా ముందుకు వెళ్తున్నానని గుర్తు చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు వెళ్తున్నానని తెలిపారు. మరో వైపు నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి, నందికొట్కూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి సహకారంతో రాజకీయంగా కేంద్ర స్థాయిలో ప్రత్యేక అవకాశం వచ్చిందన్నారు. రాబోయో బావి తరాలో నల్లమల అటవీ ప్రాంతం సమీపంలో ఉన్న ప్రతి గ్రామీణ ప్రాంతాలకు టెలికామ్ సర్వీసులను అభివృద్ధి చేసే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర టెలికామ్ మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ఎంపిలు, మంత్రులు, ఎంఎల్ఏలకు తోటి శ్రేయోబిలాషులకు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉస్మాన్‌బాష, ఆర్‌టిసి మహెబుబ్ బాష, ఆర్‌టిసి మాసుం, ఇస్మాయిల్ వలి, ఎన్ఎస్ అత్తర్, బి.మోదిన్‌బాష, అబ్దుల్‌ఖాదర్, కొత్తపేట యూత్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు భారీ విరాళాలు

ప్రజలకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
టిడిపి కార్యాలయంలో బుడ్డా రాజశేఖరరెడ్డికి చెక్కులు, నగదు అందజేత



**ఆత్మకూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వరద బాధితులకు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచిన విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపే విదంగా ముందుంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విజయవాడలో వరద బాధితులకు సహాయం అందించేందుకు పెద్దఎత్తున్న తరలి వచ్చారు. ముందుగా కారుల అసోసియేషన్ అధ్యక్షులు పీర్ల వలి ఆధ్వర్యంలో రూ.20వేలు విరాళం అందించారు. జనసేనా పార్టీ యూత ఆధ్వర్యంలో అరుణ్ ముఖ్య మంత్రి సహాయ నిధికి సేకరించిన విరాళాలు ఎంఎల్ఏకు అందజేశారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన ప్రజలు సేకరించిన రూ.50వేల విరాళంను మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డికి గ్రామ ప్రజలు అందించారు. మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామానికి చెందిన ఎస్సీ యూత్ నాయకులు గ్రందివేముల మహేష్ ఆధ్వర్యంలో రూ.21,116లు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అందజేశారు. వరద బాధితులకు సహాయంను అందించాలని 1989-90 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత టిడిపి యువ నాయకులు యుగందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రూ.50వేల చెక్కును ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సహాయ నిధి సభ సెక్రటరి మగ్బుల్‌బాష, ట్రెజరర్ ఇదయాతుల్లా, మన్సుర్‌వలి, ఉపాధ్యాయులు దాసు, శివకేశవ, రామచంద్రుడు, శ్రీను, అన్వర్, గంగయ్య, సంజీవరాయుడు, రమేష , కిరణ్, తదితరులు అందజేశారు. వరద బాధితులకు విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేయి చేయి కలిపారు.. సెమివృక్షం నాటారు

పాములపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: ఎర్రగుడూరు గ్రామ యువకులు చేయి చేయి కలిపి సెమివృక్షాన్ని నాటి అందరికి ఆదర్శంగా నిలిచారు. గ్రామ శివారులోని రహదారి పక్కనున్న సెమి వృక్షానికి గ్రామస్థులు 20 సంవత్సరాల నుండి పూజలు నిర్వహించడం అనవాయితీగా వసో ్తంది. అయితే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్ సెమి వృక్షాన్ని తొలగించారు. గ్రామ యువకులు శివగౌడ్, శంకర్ గౌడ్, బాలుడు, గోపాల్ నాయక్, సోము నాయక్, విశ్వనాథ్, త్రివేంద్ర నాయక్, లింగేశ్వర్ గౌడ్ విద్యుత్ శాఖ లైన్‌మెన్ నాగిరెడ్డిలు విజయదశమి పర్వదినం సమీపిసు ్తండడంతో ఆదివారం సెమి వృక్షాన్ని నాటి భక్తులు పూజలు చేసేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామ యువకులు సెమి వృక్షాన్ని నాటడంతో గ్రామస్థులు హార్షం వ్యక్తం చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం..

**పత్తికొండ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** పట్టణంలోని హోసూరు రహదారిలో ఉన్న రూరల్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ(ఆర్‌టిడిఎస్) వృద్ధాశ్రమంలో ఆదివారం బెంగళూరుకి చెందిన ఆర్‌టిడిఎస్ మార్కెటింగ్ లిమిటెడ్ సంస్థ సభ్యులు జయకృష్ణ ఆద్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి ఏడాది సంస్థ ద్వారా ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని సభ్యులు జయకృష్ణ తెలిపారు. నేడు సంస్థ సభ్యులు కలిసి పత్తికొండ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు రంగమ్మ, సంస్థ సభ్యులు రాము, లక్ష్మన్న, రమేష్, మధు, వెంకటరాముడు, పాండు, జావిద్, వృద్ధులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విరాళం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు డోన్ వాస్తవ్యులు బొబ్బలి మోక్షిత వారి కుటుంబ సభ్యులు శ్రీ చౌడేశ్వరిదేవి మీద ఉన్న భక్తితో తమ వంతు విరాళంగా రూ.25వేలను విరాళంగా ఆలయ కార్యనిర ్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చకులు, సిబ్బందికి అందజేశారు. ఈ మేరకు దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలతోపాటు కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. తదనంతరం ఆలయం తరుపున దాత కుటుంబ సభ్యులను పూలమాలతో, శాలువతో తగు విధంగా సత్కరించి వేదపండితులు వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రమాకాంత్‌రెడ్డికి రూ.70వేలు విరాళం అందించిన తెలుగు తమ్ముళ్లు



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన తెలుగు తము ్మళ్లు టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డికి ఆయన అనుచరులు ఆదివారం వరద బాధితులకు రూ.70వేలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల కోసం తన పిలుపు మేరకు గత ఐదురోజులుగా మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న తెదేపా కుటుంబ సభ్యులు విడతల వారిగా విరాళాలు సేకరించి తనకు అందించడం అభినందనీయమన్నారు. ఆదివారం ఒక్కరోజే పెద్దకడుబూరు గ్రామానికి చెందిన తెదేపా కుటుంబ సభ్యులు రూ.70వేలు అందించడం జరిగిందన్నారు. గత ఐదురోజులుగా తనకు ఇచ్చిన విరాళాలను లెక్కించి త్వరలోనే ఆ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా వరద బాధితుల కోసం విరాళాలు ఇవ్వాలనుకున్నవారు త్వరగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవేంద్ర, స్వామి రాజు, మీసేవా ఆంజనేయులు, ఆశన్న, బొగ్గుల భాష, ఇమ్మనేల్, జైపాల్, సందీప్, రాజు, అప్పర్, రామన్న, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి అప్పన్న హస్తం అందించేందుకు ముందుకొచ్చిన దాతలు

**కోడుమూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో కొనసాగుతున్న వృద్ధాశ్రమానికి నిర్వహకురాలు సుభాషిణికి హైదరాబాద్‌కు చెందిన కె.రాఘవరావు ఆదివారం రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా కర్నూలుకు చెందిన భాస్కర్, నరసింహులు అనే వారు ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఎవైన అనారోగ్య కారణాలకు ముందస్తుగా వైద్య చికిత్సలు చేయించుకునేందుకు పది వేల రూపాయల మందులను అందజేశారు. ఈ సందర్బంగా ఆశ్రమ నిర్వాహకురాలు సుభాషిణి మాట్లాడుతూ పట్టణంలో ఆనాధలుగా మారిన వృద్ధులను చేరదీసి వారికి తమ ఆశ్రమంలో ఆశ్రయం ఇచ్చి తోడుగా ఉంటున్న వారికి పలువురు దాతలు ముందుకు వచ్చి అప్పన్న హస్తాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆశ్రమంలో అన్ని ఉన్నా దిక్కులేని వృద్ధులకు తాము ఆశ్రయం ఇచ్చి వారికి తమ సంస్థ అండగా నిల్చామని ఇలాంటి వారికి ఆదుకునేందుకు విరివిగా అప్పన్న హస్తాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సినియర్ రాజకీయ నాయకులు కె.యి శేఖర్ గౌడ్ తదితదితరులు పాల్గొన్నారు.




## ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగాణంలోకి ఆటోలను తీసుకొని వెళ్లితే తాటతీస్తా

ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేష్ ఆటో డ్రైవర్లకు అవగాహాన
ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆటోస్టాండ్‌లోనే ఆటోలు పెట్టుకోండి
డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు సూచనలు



**ఆత్మకూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వివిద గమ్యస్థానాలకు చేరే ప్రయాణికులకు ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ వేదికగా ఉంటుందని ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌టిసి బసా ండ్ ముందర ఆటో డ్రైవర్లకు అవగాహన కలి ్పంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో ఆటో డ్రైవర్లకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాత్రివేళ సమయంలో బస్సులకు అడ్డంగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఆటోలు నడపడం సరైందికాదని అన్నారు. శాంతి భద్రతాలకు విఘాతం కలిగించే విదంగా ప్రవర్తిస్తే ఆటో డ్రైవర్లకు తాట తీయక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. కర్నూలు - గుంటూరు, విజయవాడ, నంద్యాల, ఒంగోలు, విశాఖపట్టణం, కాకినాడ సూదూర ప్రాంతాల నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలను చేరుకునేందుకు ఆర్‌టిసి బస్సులో ప్రయాణం కొనసాగించడం అందరికి తెలిసిన విషయమే అన్నారు. రాత్రివేళ సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు తలెత్తకుండా ఆటో డ్రైవర్లు క్రమ శిక్షణ పద్దతిలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసే విదంగా ముందుకు సాగాలని కొనియడారు. పోలీసుశాఖ ఇచ్చిన నిబందనలను ఉల్లంఘన చేస్తే ఆటోలను సీజ్ చేస్తామని వివరించారు. వీరి వెంటా ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.


## రూ.1లక్ష71వేలు విరాళం అందించిన పెద్దకడుబూరు మండల టిడిపి నాయకులు

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులకు పెద్దకడుబూరు మండల టిడిపి నాయకులు టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, సీనియర్ నాయకులు కోడిగుడ్ల ఏసేబు, కంపాడు మునెప్ప, మల్దకల్ విజయ్ కుమార్, రామాంజిని, పులికనుమ సత్యల ఆద్వర్యంలో ఆదివారం మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డికి మండల తెదేపా నాయకులు రూ.1,71,700లు విరాళాన్ని అందించారు. బసలదొడ్డి నుండి రూ.35వేలు, కంబదహాల్ రూ.27,100, జాలవాడి రూ.15,100, రంగాపురం రూ.10,500, మేకడోన రూ.10వేలు, బాపులదొడ్డి రూ.8వేలు, గవిగట్టు రూ.5 వేలు, కల్లుకుంట రూ.5వేలు, పెద్దకడుబూరు రూ.4,100, దొడ్డిమేకల రూ.1000లు చొప్పున రాఘవేంద్రరెడ్డి అనుచరులు విరాళం అందచేశారు. ఈ సందర్బంగా టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల కోసం టిడిపి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విరాళాలు సేకరించి ఇంతపెద్ద మొత్తం అందించినందుకు ప్రతిఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు హనుమయ్య, తిమ్మప్ప, చంటి, మధు, నరసయ్య, నాగరాజు, ఓబులేష్, శాంతిరాజు, రాఘవరెడ్డి, నర్సి రెడ్డి, గవిగట్టు నాగరాజు, లక్ష్మిరెడ్డి, పెద్దకడుబూరు రామాంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎం.సి.కి రాసిన లేఖను ఉపసంహ్మారించుకోవాలి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య కళాశాలలు వద్దంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాసిన లేఖను వెంటనే ఉపసంహ్మారించుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి డక్క కుమార్ డిమాండ్ జేశారు. భవిషత్తు తరాలకు వైద్య కళాశాల అవసరమైతే ఈ ప్రభుత్వం నూతన వైద్య కళాశాలలను రద్దు చేస్తుందని దీంతో పేద విద్యార్థులకు శాపంగా మారనున్నదని చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాయడం కుట్రలో భాగమేనని, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడమేనని ఆయన తెలిపారు. 2024-25లో నూతన మెడికల్ కళాశాలలు నడపలేమని ఎన్.ఎం.సీకు ప్రభుత్వం లేఖ రాయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభానికి సిద్దంగా ఉన్న ఐదు మెడికల్ కళాశాల్లో 700 సీట్లు భర్తీ చేయాలని ఆయన కోరారు.

## ఘర్షణ కేసులో కేసు నమోదు

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కాసానగర్ కు చెందిన చిన్న, శ్యాము, వినోదు, సందీప్, సింహ్మాద్రి, వినోద్ అనే వ ్యక్తులు అదే గ్రామం జంగాల పేటకు చెందిన ఇప్పే విజయ్, చరణ్, ప్రభాస్‌లను ఏపి మోడల్ స్కూల్ దగ్గర ధౌర్జన్యంగా అడ్డగించి నిమజ్జనం రోజు మా మనుషులను పక్కకు తోసిందే కాక మీరు ధైర్యంగా ఊర్లో తిరుగుతున్నారా, మీకు ఊర్లో తిరగే హాక్కు లేదు, ఎంత ధౌర్జ్యం రా కొడుకుల్లారా మిమ్మల్ని ఇప్పుడే చంపి పాతిపెడతాం, ఎస్.సి.కేసు పెడతాం అంటు ఇష్టం వచ్చినట్లు చేతులతో కాళ్ళతో కొట్టి గాయాలు కలుగజేయడమే కాక సదరు సంఘటనను వీడియో తీసి గ్రూపులలో పెట్టారని ఇప్పే విజయ్ తండ్రి ఇప్పే పుల్లయ్య ఫిర్యాదు చేశాడని ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.

# మానవాళికి ప్రశాంతత నిచ్చేది ఈద్ మిలాద్ ఉన్ నబి



**- మాచాపురం మాజీ సర్పంచ్ ఖాసిం వలి**

**నందవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఇస్లాం మానవాళికి సుఖ సౌఖ్యాలు నిస్తు ప్రశాంతత చేకూర్చే పండుగలో ఈద్‌మిలాద్ ఉన్ నబి ఒకటని మాచాపురం మాజీ సర్పంచ్ ఖాసింవలి పేర్కొన్నారు. నేడు మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ లోకం అంజా నంద కారంలో కొట్టుమిట్టాడుతూ మనిషికి మనిషికి వ్యత్యాసాలు ఉన్న రోజుల్లో మహామ్మద్ ప్రవక్త జన్మించి ప్రపంచ మానవాళిని ఉద్దరించడం మానవజాతి చేసుకున్న పుణ్యమన్నారు. దోపిడి దౌర్జన్యాలకు మత కలహాలతో కొట్టుముట్టాడుతున్న రోజుల్లో మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు ఆశయంగా తీసుకోవాలన్నారు. ప్రణాళిక బద్దంగా ఆశయసాధన కోసం ప్రతి వ్యక్తి కృషిచేయాలి అన్నారు. ఇక ఇస్లాం సామ్రాజ్యం స్థాపించడం సామాన్య విషయం కాదని ఆది కేవలం మహమ్మద్ ప్రవక్తవల్లే సాధ్యమవడం విశేషమన్నారు. ఒక ఏడాది ప్రాంతమైన అరెబియాలో జన్మించిన మహమ్మద్ ప్రవక్త ఒక శక్తివంతమైన ఇస్లాం దేశంగా ఏర్పడడం ఆయన కృషి అన్నారు. అహింసా మార్గాన్ని అనుసరించి శాంతిని ఆయన శాంతికాముకుడై కాదు శాంతి స్థాపన కోసం ప్రాణాలు కూడ లెక్కచేయకపోవడం విశేషమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవడం ప్రజామానవాళికి శ్రేయస్కరం అన్నారు. మహమ్మద్ ప్రవక్త అల్లాహకు నమాజ్ చేస్తు వద్దువా పేదవానిగా పుట్టాను, పేదవానిగానే ఆఖరిదాక ఉండేటట్లు చేయి అనడం ఆయన నిరాడంబరతకు దైవత్వానికి నిదర్శనం అన్నారు. హిందూ ముస్లీం క్రైస్తవులతో పాటు ఇతర మతస్థులు స్నేహపూరిత వాతావరణంలో సౌభ్రాతృత్వం కలిగి జీవించాలని ముత్తి సాధ్య ఖాసింవలి కోరారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివి..

**- లయన్స్ క్లబ్, వామ్, అవోపా సభ్యులు - ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్15, ప్రభాతవార్త;** భారతరత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ వై.గోపీనాథ్, ప్రసాదరావు పేర్కొన్నారు. ఆదోని లయన్స్ క్లబ్, వామ్, అవోపా ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గొప్ప ఇంజనీర్, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ వై.గోపీనాథ్, ప్రసాదరావు తెలిపారు. మైసూరు వద్ద కేఎస్ఆర్ బ్యారేజీని నిర్మించడంలోనూ, తిరుమలకొండకు మొదటి రహదారి మార్గాన్ని నిర్మించడంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య కీలక పాత్ర పోషించారన్నారు. అలాగే ఆదోని పట్టణానికి అత్యుత్తమ సేవలందించిన ప్రముఖ పంచాయతీరాజ్ విశ్రాంత ఇంజనీర్ ఎల్ఎన్ఆర్ఎం గౌడ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా, కోశాధికారి శంకరమ్మ, విశిష్ట సభ్యులు వనపరాజు, మల్లికార్జునగౌడ్, అవోపా నుంచి వెంకటేశ్వర్లు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 35 సంవత్సరాల తర్వాత ఒక్కటైన 1988-89 పదోతరగతి పూర్వపు విద్యార్థులు**

**- అప్పటి గురువులకు ఘన సన్మానం..**



**వెల్దుర్తి,సెప్టెంబర్15,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో చదువుకున్న 1988-89 సంవత్సరానికి చెందిన పదోతరగతి పూర్వపు విద్యార్థులు ఆదివారం స్థానిక శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఒక్కటయ్యారు.దాదాపు 35 సంవత్సరాల తర్వాత నాటి జ్ఞాపకాలు,అల్లర్లు,గురువులతో అనుబంధాలను మిత్రబృందం గుర్తుచేసుకున్నారు.ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.కష్టకాలంలో ఉన్న మిత్రులకు సైతం వారు సహాయ సహకారాలు అందించారు.అప్పటి గురువు తెలుగు ఉపాధ్యాయులు జి.శంకరయ్యను శాలువ,పూలమాలలో ఘనంగా సన్మానించి కాళ్లకు నమస్కరించి ఆశీస్సులు పొందారు.ఈ పూర్వపు విద్యార్థుల మిత్రబృందం మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరుతూ పూర్వపు విద్యార్థి యల్.ఇ.మురళీగౌడ్ తన వంతుగా రూ.35వేలు విరాళంగా ప్రకటించి అందించారు.మిత్రబృందం మురళీగౌడ్,జయన్నఆచారిని ఘనంగా సన్మానించారు.అనంతరం అందరు కలిసి సహాంపక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులుహెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు, మరళీగౌడ్, జయన్న ఆచారి,పామయ్యయాదవ్,జి.హరినాథ్,బ్రహ్మానందరెడ్డి,మల్లికార్జునరెడ్డి,మాబు,ములకలశ్రీను,పరమేష్,ఖలీల్‌బాష,షేక్షావలి,రామక్రిష్ణ,రామానాయుడు,రహీంబాష,డీలర్‌శీను,కోదండ,న్యాయవాది లక్ష్మన్న, దాసు,శ్రీలక్ష్మి,శోభారాణి,రోజారమణి,రేష్మ,మద్దమ్మ,మహబూబ్‌బీ,మాసుంబీ,భారతి,నిర్మల పాల్గొన్నారు.

# వరదబాధితులకు కొనసాగుతున్న విరాళాల సేకరణ



**వెలుగోడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ వెలుగోడు మండలం కుందకందాల గ్రామ జనసేన పార్టీ నాయకులు రాష్ట్రంలో తలెత్తిన వరద భీభత్సనికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి రూ.25 వేలు విరాళం అందించడం జరిగింది. కార్యక్రమంలో జనసేన నాయకులు యరసాని మల్లిఖార్జున, లక్ష్మణ్ నాయక్, నాగేష్, మహేష్, కిరణ్, మల్లి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్15, ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ శివసాయి కూచిపూడి నృత్య కళాక్షేత్రం,హన్మకొండ,వరంగల్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూషికవాహన,ఏకదంతాయా,బో...శంభో శివశంభో,జతిస్వరం,అదిగదిగో శ్రీశైలం తదితర గీతాలకు సహస్ర,శ్లోక,శ్రేష్ట,అక్షర,సమీక్ష తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

**- క్రీడాకారుడు మధుకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించిన టీడీపీ కార్యకర్తలు**



**ఆలూరు రూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోబీ బసవ రాజు, సరస్వతి దంపతుల కుమారుడు మధు సెపక్‌త్రోలో అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆలూరు తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో మధుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ మరియు తనయుడు గిరిమల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు మధుకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి ఆలూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాక్షించారు. ఆలూరులోని సామాన్య కుంటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం ఎంతో శుభపరిణామమని గిరిమల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిట్టు, రాజు, మీసేవ రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో స్వచ్ఛతహీ సేవా ప్రారంభం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్15, ప్రబాతవార్త**



రాష్ట్రదేవదాయశాఖ వారి ఆదేశాలమేరకు శ్రీగిరిక్షేత్రంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంను ఆదివారంనాడు శ్రీశైలదేవ స్థానం ఈఓ డి.పెద్దిరాజు ప్రదాన ఆలయం కు ఎదురుగా గల గంగధర మండపం వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేది వరకు విస్తృత పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈక్రమంలోనే విధ్యార్థినీ, విధ్యార్థులకు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అదే విధంగా విధ్యార్థులకు వ్యాసరచన,వకృత్వ పోటిలు, క్షేత్రపరిదిలో మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ అక్టోబర్ 2వ తేది వరకు జరిగే ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో క్షేత్రపరిదిలో పలు చోట్ల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పోటిల్లో పాల్గోన్న విధ్యార్థిని, విధ్యార్థులకు ముగింపు కార్యక్రమం రోజున దేవస్థానం తరుపున బహుమతులను అందజేస్తామని తెలిపారు. డిఈఓ ఆర్.రమణమ్మ, ఈఈ లు వి.రామ కృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఏఈఓ జి.స్వాములు, పలువురు పర్యవేక్షకులు, పారిశుధ్య సిబ్బంది పాల్గోన్నారు.

# ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన వైకుంఠం జ్యోతి శివప్రసాద్

**ఆలూరు రూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతి వైపు నడిపించిన దివ్య చరితుడు మహమ్మద్ ప్రవక్త మానవళి శ్రేయస్సు, శాంతి, సామరస్యాల కోసం పాటుపడిన మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం సోదరులు భక్తిభావంతో జరుపుకోవాలని కోరుకుంటూ ప్రతి ముస్లిం సోదరుడు మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో జీవించాలని వైకుంఠం జ్యోతి శివప్రసాద్‌లు సూచించారు.

# వాలంటీర్లకు జీతాలు ఇవ్వకుంటే వీధి పోరాటాలు

**ఆలూరు రూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:**

సెప్టెంబర్ చివరి కల్లా వాలంటీర్లకు జీతాలు ఇవ్వకపోతే వీధి పోరాటాలు తప్పవని ఆలూరు మండల వాలంటీర్ల ప్రెసిడెంట్ సోము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్ల అసోసియేషన్ అనుబంధంగా ఏర ్పడింది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల హామీ ప్రకారం రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను కొనసాగించాలని, గౌరవ వేతన బకాయిలు చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని, గ్రామ, వార్డు సచివాలయాల్లో వాలంటీర్ల చేత అటెండెన్స్ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే వాలంటీర్లను రాజకీయ పార్టీల ముసుగులో కాకుండా ఎవరు అధికారంలో ఉన్నా ప్రజలకు సేవ చేయడమే మా వంతు బాధ్యత నిర్వహిస్తామే తప్పా ఇంకొకటి కాదన్నారు. రాజకీయ రంగు మా వాలంటీర్లకు పూయకుండా సీఎం చంద్రబాబు నాయుడు తక్షణమే బకాయి, గౌరవ వేతనం ఇవ్వాలని లేకపోతే సెప్టెంబర్ 30వ తేదిలోపు పరిష్కరించకపోతే వీధి పోరాటాలతో ముందుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మండల కార్యదర్శి రవి మాట్లాడుతూ అన్ని జిల్లాల వాలంటీర్లను సంఘటితం చేసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని జిల్లాలో ఉన్న వాలంటీర్లు అందరు కలిసికట్టుగా రావాలని మండల కార్యదర్శి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షఫి, చిన్న పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పోలీసులు ఆదివారం కర్ణాటక మద్యం స్వాధీన ం చేసుకున్నారు.మద్యం తరలిస్తున్న స్కూటర్‌ను పోలీసులు పట్టుకోగా ఇద్దరు నిందితులు మాత్రం పరారయ్యారు.మాధవరం ఏఎస్ఐ బందేనవాజ్ తెలిపిన వివరాల మేరకు ఇద్దరు వ్యక్తులు ఓ స్కూటర్‌పై కర్ణాటక మద్యం తరలిస్తున్నారన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో మాధవరం గ్రామంలో ఇద్ ్దరువ్యక్తులను వెంబడించామన్నారు. అయితే ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి మద్యం,స్కూటర్‌ను వదిలేసి పరారైనట్లు పేర్కొన్నారు. మద్యం,స్కూటర్‌నుస్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ఇద్దరు నిందితులు కోసిగి మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిందితులుగా అనుమానం ఉందన్నారు.పూర్తి వివరాలనువిచారిస్తున్ననట్లు తెలియజేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సెలవిచ్చారు.

# కల్లుకుంట నిందితులను కఠినంగా శిక్షించాలి

**పాములపాడు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** కల్లుకుంట గ్రామంలో దళిత మహిళలను విద్యుత్ స్థంబానికి కట్టెసి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు స్వాములు, అంకన్న, ఆబ్రహంలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన పాములపాడులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నాయకులు నిరసన చేపట్టారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళితవర్గానికి చెందిన గోవిందమ్మ కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని గ్రామం నుండి కుటుంబాన్ని వెలివేశారని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి దళిత మహిళను కరెంట్ స్థంబానికి కట్టెసి కొట్టడం దారుణమన్నారు. నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దళిత మహిళలపై దాడి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలి

**- రోజురోజుకు దళితులపై పెరిగిపోతున్న దాడులు.... పట్టించుకోని ప్రభుత్వాలు**

**- దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త;** జిల్లాలోని పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో దళిత మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం దారుణమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగుల రాముడు, రాయల ఇన్‌చార్జి మోపిరి సూర్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుంకన్న వాపోయారు. ఈ మేరకు ఆదివారం వారు స్థానిక ఎన్‌టీఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 యేళ్లు గడిచినా సమాజంలో ఇలాంటి సంఘటనలు జరగడం దారుణమన్నారు. చట్టాలు ఉన్నా, రాజకీయ నాయకులలకు చుట్టాలుగా మారాయన్నారు. కాబట్టి నేటికీ అణగారిన హరిజన, గిరిజన మహిళలపై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ఘటనలకు మూలకారణం రాజకీయ నాయకులు, పోలీసు వ్యవస్థ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులవివక్షను నేటికీ గ్రామాల్లో కు వివక్షత లేకుండా చేస్తామని చెబుతున్నారే తప్పా అది ఎక్కడ కూడా ఆచరణలో జరగడం లేదన్నారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంటకు చెందిన దళితవర్గానికి చెందిన గోవిందమ్మ కుమారుడు ఈరన్న, అదే గ్రామానికి చెందిన బీసీ వర్గానికి చెందిన యువతిని ప్రేమించాడని, ఫిబ్రవరిలో వారిద్దరూ ఇతర ప్రాంతానికి వెళ్లి పెళ్లి చేసుకున్నారన్నారు. అప్పటి నుంచి ప్రేమజంట బెంగళూరులో ఉంటుండగా, గోవిందమ్మ ఎమ్మిగనూరులోని తమ బంధువలు వద్ద నివసిస్తోందని చెప్పారు. ఈ నెల 12వ తేదీన ఆమె పంట నష్టపరిహారం కోసం వేలిముద్ర వేసేందుకు కల్లుకుంట గ్రామానికి వచ్చారని, దీంతో యువతి బంధువులు గోవిందమ్మను పట్టుకుని చెట్టుకు కట్టేసి దాడి చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు వ్యవస్థ మరియు రెవెన్యూ వ్యవస్థ లోపబూయిష్టంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఉన్నా సరైన మార్గంలో నడపలేకపోవడంతో ఇలాంటి నేరాలు ఘోరాలు జరుగుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు తీసుకున్న అనాలోచిత నిర్ణయం ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ముద్దాయిలకు 41 నోటీసు ఇచ్చి పోలీసు స్టేషన్‌లో బెయిల్ ఇవ్వడం వల్ల ఎస్సీ, ఎస్టీ చటట ం నీరుగారి పోయిందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో ఉన్న నాన్ బెయిలబుల్ కేసుగా పరిగణించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృత్తంగాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

# మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:**

ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలు కురిసినప్పటికి మినుము పంట ఆశజనకంగా వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేసిన తరుణంలో మినుము కొనుగోలు కేంద్రాలు లేక మధ్య ధళారులకు అమ్ముకోవలసిన పరిస్థితులు ఉన్నాయని కావున ప్రభుత్వం వంటనే మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు, పి.పక్కీర్‌సాహెబ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలోని మినుము పంటను కోసిన రైతులతో కలిసారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రై.3500 లకే రైతులు అమ్ముకొని ధళారుల చేతిలో తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రభుత్వం గిట్టుబాటు ధర రూ.10 వేలకు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని వారు తెలిపారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆంధోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# మాజీ సైనికుల నూతన కమిటీ ఎన్నిక



**నందికొట్కూరు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** మాజీ సైనికుల నూతన కమిటీ ఎన్నికలు నెక్స్‌సిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీనువాసులు ఆధ్వర్యంలో జరిగాయి. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎస్.చిన్న రంగస్వామి, జనరల్ సెక్రటరీగా జూపల్లి సాంబశివుడు, కోశాధికారిగా ఎస్.నరసింహ్ములు, మరియు కొంత మంది సభ్యులుగా ఎన్నిక అయ్యారని అధ్యక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసైనికులు పాల్గొన్నారు.

# ఎస్‌టియు ఆద్వర్యంలో మధు హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**ఆదోని,సెప్టెంబరు 15,ప్రభాతవార్త :** ఎస్‌టియు ఆదోని డివిజన్ ఆద్వర్యంలో మధు హాస్పిటల్ సౌజన్యంతో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆదోని డివిజన్ ఎస్‌టియు నాయకులు నాగరాజు,వీరచంద్ర యాదవ్,రమేష్‌నాయుడు,మహదేవప్ప,నాగేంద్రప్ప,ఎంసి సుంకన్న,ఎం శ్రీనివాసులు,రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సోమవారం మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు ఉదయం 10గంటలకు ఎస్‌టియు ఆద్వర్యంలో మధు హాస్పిటల్ సౌజన్యంతో గుండె,ఆర్థో,కంటి,జనరల్ మెడిసిన్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున డివిజన్‌లోని ఉపాధ్యాయులు,ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌టియు నాయకులు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!



**ఆదోని అర్బన్,సెప్టెంబరు 15,ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ జిహేశ్వర విద్యాలయంలో 2001-02 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపురూప కలయికను ఏర్పాటు చేసుకున్నారు. ఎక్కడో స్థిరపడినా అందరు ఒక్కచోట చేరుకుని గత అనుభవాలను గుర్తు చేసుకుని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని 22సం॥ల తర్వాత అందరు వారి స్థితిగతులను పంచుకుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకరోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు,ధనుంజయ,వెంకటేష్,నరసింహులు,నాగవేణి,శాంతకుమారి, విద్యార్థులు సురేంద్ర,నరసింహులు,చంద్రహాస్,చంద్ర,రామకృష్ణ,ఉమారేఖ,విమల తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హొళగుంద,సెప్టెంబరు 15,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవరగట్టులో భక్తులు మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మహేష్ స్వామి,మల్లయ్య స్వామిలు స్వామి వారికి అభిషేకం,బిల్వార్చన, బండారుఅర్చన,అమ్మవారికి కుంకుమార్చన,ఆకుపూజ,మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ,బండారు ప్రతి మెట్టుకు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# గుండెపోటుతో మృతిచెందిన వృద్ధుడు


**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సర్కిల్‌లో ఓ వృద్ధుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.మృతి చెందిన వృద్ధుడు మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన బోయచెవిటి ఉసేనిగా పోలీసులు గుర్తించారు.వృద్ధుడి పాకెట్ లో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా పోలీసులు వృద్ధుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మతిస్థిమితం లేకపోవడంతో వృద్ధుడు ఆయా గ్రామాలు తిరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# హెబ్బటం-ధణాపురం రోడ్డుకు మరమత్తులు

**హొళగుంద,సెప్టెంబరు 15,ప్రభాతవార్త**

సాయి ఆటో యూనియన్ ఆద్వర్యంలో ఆదివారం హెబ్బటం-ధణాపురం రోడ్డుకు మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా సాయి ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని గత కొన్ని సంవత్సరాలుగా వేచిచూసినా రోడ్డు మరమత్తులు చేయడానికి ఎవరూ రాకపోవడంతో సాయి ఆటో యూనియన్ ఆద్వర్యంలో చేయిచేయి కలిపి ఆదోని రోడ్డులో వచ్చిపోయే వారి విరాళం సహాయంతో జెసిబి ద్వారా మోకాళ్ల లోతు ఉన్న గుంతలను మట్టితో నింపి మరమత్తులు చేపట్టామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు ఇరువైపులా గుంతలు పడి తీవ్రంగా దెబ్బతిందన్నారు. దీంతో వాహనదారులు పలుమార్లు కిందపడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాగే ఉంటే ప్రాణాలకే ముప్పు ఉందని ఆలోచించి తమవంతు భాద్యతగా మరమత్తులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండల ప్రజల బాధను చూసి నూతన రోడ్డు వేసేలా జిల్లా,రాష్ట్ర ఉన్నతాధికారులు,మంత్రులు,ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలని కోరారు.

# విజయవాడ వరద భాదితుల కోసం భారీ విరాళం ప్రకటించిన తెదేపా నాయకులు



**హొళగుంద,సెప్టెంబరు 15,ప్రభాతవార్త :** విజయవాడ వరద భాదితుల కోసం మండలంలోని టిడిపి యువ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,చిన్నహ్యాట శేషగిరిలు ఒక్కొక్కరు రూ.50వేలు చొప్పున తమ విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంరోజులుగా మండల కేంద్రమైన హొళగుందతో పాటు అన్ని గ్రామాల ప్రజలు పార్టీలు,కుల,మతాలకు అతీతంగా వరద భాదితులకు సహాయం చేశారన్నారు. అందులో భాగంగా తమవంతుగా ఒక్కొక్కరు రూ.50వేలు చొప్పున విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి పంపనున్నట్లు తెలిపారు. విజయవాడ వరద బాధితుల సహాయానికై వరద భాదితుల సహాయ సమైక్య ఏర్పాటు అయినప్పటి నుండి సేకరించిన బియ్యం, నగదు మొత్తం కలిపి దాదాపు రూ.4లక్షలు జమఅయ్యిందన్నారు. ఇందులో మేముసైతం అంటూ తెదేపా యువ నాయకులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరిలు రూ.50వేలు,రూ.50వేలు కలిపి మొత్తం రూ.5లక్షలు సేకరించినట్లు తెలిపారు. వరద బాధితుల సహాయంలో పాలుపంచుకుంటున్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు డాక్టర్ తిప్పయ్య,దుర్గప్ప,తోక వెంకటేష్,మల్లికార్జున,దిడ్డి సిద్దప్ప,అశోక్,సుభాన్, చిదానంద,ఖాదర్‌భాష,శ్రీరంగ,టిఎన్‌ఎస్‌ఎఫ్ మల్లి,లక్ష్మన్న తదితరులున్నారు.

